
# ఆంధ్రప్రదేశ్ - నైసర్గిక స్వరూపం

ఆంధ్రప్రదేశ్ భూభాగాన్ని నైసర్గికంగా 3 భాగాలుగా విభజించారు.




అవి:

I.పడమటి పీఠభూమి

II.తూర్పు కనుమలు

III. తీరమైదానాలు

## I.పశ్చిమ/పడమటి పీఠభూమి

తూర్పు కనుమలకు పశ్చిమంగా సువిశాలమైన పశ్చిమ పీఠభూమి ఉంది.

- రాయలసీమ, తెలంగాణ ప్రాంతాలు ఇంచుమించు ఈ పీఠభూమిలోనే ఉన్నాయి. సగటున ఈ పీఠభూమి ఎత్తు సముద్ర మట్టానికి 150 మీటర్ల నుంచి 750 మీటర్ల వరకు ఉంటుంది. ఈపీఠభూమి ఆదిలాబాద్‌లోని నిర్మల్ గుట్టల నుంచి దక్షిణాన అనంతపురంలోని మడకశిర గుట్టల వరకు వ్యాపించి ఉంది.
- ఈ పీఠభూమిలో తెలంగాణలోని పది జిల్లాలు విస్తరించి ఉండటం వల్ల దీనిని తెలంగాణ పీఠభూమి అని కూడా పిలుస్తారు.
- ఈ పీఠభూమిలో అనంతపురం, కర్నూలు జిల్లాలు ఉన్నాయి.
- ఈ పీఠభూమి (పశ్చిమ) అగ్నిపర్వత సంబంధమైన ప్రాచీన కఠినశిలలతో నిర్మితమైంది.
- ఈ పీఠభూమి 4 రకాల శిలలతో ఏర్పడింది. అవి:



### ధార్వార్ శిలలు

1. కడప శిలలు
2. కర్నూలు శిలలు
3. రాజమండ్రి శిలలు

### 1.ధార్వార్ శిలలు:

- ఇవి అత్యంత ప్రాచీనమైన శిలలు. విలువైన ఖనిజాలకు ప్రసిద్ధి చెందినవి.
- ఈ ప్రాంతంలో ముఖ్యంగా బంగారం (చిత్తూరు), అభ్రకం (నెల్లూరు) లభిస్తాయి.
- కర్ణాటకలో ని ధార్వార్ ప్రాంతం నుంచి చిత్తూరు సరిహద్దు వరకు ఈ శిలలు విస్తరించి ఉన్నాయి.

**2.కడప శిలలు:**

- క్రమక్షయ కారకాల వల్ల 50 కోట్ల సంవత్సరాల కిందట మిగిలిపోయిన ధార్వార్ శిలల అవశేషాలను 'కడప శిలలు' అంటారు.
- ఈ ప్రాంతం (ఈ శిలల్లో) ఆస్బెస్టాస్ (రాతి నార), మైకా, సున్నపురాయికి ప్రసిద్ధి.

**3.కర్నూలు శిలలు:**

ఇవి కర్నూలు ప్రాంతంలో విస్తరించి ఉన్నాయి. బైరటీస్ ఖనిజం ఈ శిలల్లో లభిస్తుంది.

**4.రాజమండ్రి శిలలు:**

సముద్రం ఉప్పొంగి ఈ శిలలు ఏర్పడ్డాయి. పెట్రోలియం, సహజ వాయువు,ఖనిజాలకు ప్రసిద్ధి.

- ఈ పీఠభూమి ఉపరితలం సమతలంగా కాకుండా ఎగుడు దిగుడు స్థలాకృతులను కలిగి అనేక లోయలు, గుట్టలు లాంటి నిర్మాణాలతో ఉంటుంది.
- ఈ పీఠభూముల ద్వారా ప్రయాణం చేసే గోదావరి, కృష్ణా, పెన్నా లాంటి నదులు లోతైన గాడులను ఏర్పరిచాయి
- ఇది వాయవ్యం నుంచి ఆగ్నేయం వైపునకు వాలి ఉంది.
- ఈ పీఠభూమిలో ఎక్కువ భాగాన్ని ఎర్రనేలలు ఆక్రమించాయి.
- దక్షిణ వాయవ్య ప్రాంతాల్లో నల్లరేగడి భూములు విస్తరించి ఉన్నాయి.
- లావా శిలల నుంచి నల్లరేగడి భూములు ఆవిర్భవించాయి. ఈ పీఠభూమిలో అనేక ఖనిజాలు లభిస్తున్నాయి. అవి:



బొగ్గు - తాండూరు, ఆదిలాబాద్, సింగరేణి, కొత్తగూడెం - తెలంగాణ రాష్ట్రం

ఇనుము - కడప, కర్నూలు, కృష్ణా

మాంగనీసు - శ్రీకాకుళం, విశాఖపట్నం

అభ్రకం - నెల్లూరు

రాగి - అగ్నిగుండాల (గుంటూరు)

ఆస్‌బెస్టాస్ - కడప, కర్నూలు

వజ్రాలు - అనంతపురం

## II.తూర్పు కనుమలు

- తూర్పు కనుమలు తీర మైదానానికి, పడమటి పీఠభూమికి మధ్య ఉన్నాయి.
- ఇవి కొండల వరుసలతో ఉండి ఎక్కువగా స్థానికమైన తెంపులను కలిగి ఉన్నాయి. ఉత్తరాన శ్రీకాకుళం, విశాఖ జిల్లాల్లో 70 కి.మీ. వెడల్పున వ్యాపించి; 1200 మీటర్ల ఎత్తు కలిగి ఉన్నాయి.
- శ్రీకాకుళం, విశాఖ జిల్లాల్లోని తూర్పు కనుమలు చార్నోకైట్, ఖోండాలైట్ అనే రూపాంతర శిలలతో ఏర్పడ్డాయి.
- విశాఖపట్నం జిల్లాలోని బాలకొండల్లో ప్రకృతి సౌందర్యానికి ఆటపట్టయిన 'అరకు లోయ' ఉంది.
- శ్రీకాకుళంలో తూర్పు కనుమలను మహేంద్ర గిరులు అని పిలుస్తారు
- తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల మధ్యలో పాపికొండలు ఉన్నాయి.
- తూర్పు కనుమలను స్థానికంగా వేర్వేరు పేర్లతో పిలుస్త



| జిల్లా | తూర్పు కనుమలకు ఉన్న మరో పేరు |
|---|---|
| శ్రీకాకుళం | మహేంద్ర గిరులు |
| విశాఖప ట్నం | యారాడ కొండలు, అనంతగిరి కొండలు, డాల్ఫినోస్ కొండలు, బాల కొండలు, సింహాచలం కొండలు, చింతపల్లి కొండలు, పాడేరు కొండలు |
| ఉభయ గోదావరి జిల్లాలు | పాపి కొండలు, ధూప కొండలు (వీటి సగటు ఎత్తు 915 మీ.) |
| కృష్ణా జిల్లా | మొగల్రాజపురం, కొండపల్లి కొండలు, సీతానగరం కొండలు |
| గుంటూరు. | బెల్లంపల్లి కొండలు, నాగార్జునకొండ, వినుకొండ, కోటప్ప కొండ, గనికొండ,కొండవీడు కొండలు |

| | |
|---|---|
| ప్రకాశం | మార్కాపురం, చీమకుర్తి కొండలు |
| నెల్లూరు | వెలి కొండలు, గరుడాచలం కొండలు, పాల కొండలు, ఎర్రమల కొండలు |
| కర్నూలు | నల్లమల కొండలు |
| కడప | పాలకొండలు, వెలికొండలు |
| చిత్తూరు | శేషాచల కొండలు (తిరుపతి), ఆవులపల్లి కొండలు, హార్స్‌లీ హిల్స్ (ఏనుగుయల్లంకొండలు) |
| అనంతపురం | పెనుగొండ, మడకశిర, రామగిరి గుట్టలు |

- విజయవాడలోని సీతానగరం కొండలను చీల్చుకుని కృష్ణానది ప్రవహిస్తుంది. ఈ ప్రాంతం వద్దే బ్రిటిషర్లు 1853లో ప్రకాశం బ్యారేజీని నిర్మించారు. దీని నుంచి కాలువల ద్వారా మళ్లించిన నీటితో 12 లక్షల ఎకరాల భూమి సాగు అవుతుంది.
- చిత్తూరు జిల్లాలో మదనపల్లి వద్ద హార్స్‌లీ హిల్స్ వేసవి విడిది కేంద్రం ఉంది.
- నల్లమల కొండల్లో కృష్ణా తీరంలో శ్రీశైలం ఉంది.
- చిత్తూరు జిల్లాలోని శేషాచల కొండల్లో శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం (తిరుపతి) ఉంది.
- విజయవాడ (కృష్ణా) - ఇంద్రకీలాద్రిపై కనకదుర్గమ్మ గుడి ఉంది.
- విశాఖపట్నం సింహాచల కొండపై శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం ఉంది.
- విశాఖపట్నం డాల్ఫినోస్‌పై 175 మీటర్ల ఎత్తులో లైట్‌హౌస్ ఉంది.
- తూర్పు కనుమల్లో ఎత్తయిన శిఖరం విశాఖపట్నం జిల్లాలోని చింతపల్లి వద ఉన్న అరోమా శిఖరం. దీని ఎత్తు 1680 మీటర్లు
- రెండో ఎత్తయిన శిఖరం ఒడిశాలోని గంజాం జిల్లాలోని మహేంద్రగిరి శిఖరం. దీని ఎత్తు 1501 మీటర్లు

## III. తీర మైదానాలు

ఇవి బంగాళాఖాతంలో తీరరేఖ, తూర్పు కనుమల మధ్య ఉత్తరాన శ్రీకాకుళం జిల్లాలోని వంశధార నది నుంచి దక్షిణాన నెల్లూరు జిల్లాలోని పెన్నా నది వరకు విస్తరించి ఉన్నాయి.(మహేంద్రగిరి నుంచి పులికాట్ వరకు).

- ఈ మైదానం కృష్ణా, గోదావరి నదుల మధ్య కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాల్లో ఎక్కువ వెడల్పుతో విస్తరించి ఉంది. దీని వెడల్పు 160 కి.మీ. పైగా ఉంటుంది.
- ఒండ్రుమట్టితో ఏర్పడిన ఈ డెల్టాలు మిక్కిలి సారవంతమైనవి.
- తీరరేఖ మాదిరి తీర మైదానం కూడా 972 కి.మీ. పొడవున విస్తరించి ఉంది.
- ఈ మైదానం ఉత్తర, దక్షిణ ప్రాంతాల్లో సన్నగా, మధ్యలో వెడల్పుగా ఉంటుంది.

### కొల్లేరు సరస్సు



- కృష్ణా, గోదావరి నదుల మధ్య ఉన్న పల్లపు ప్రాంతమే కొల్లేరు సరస్సు. .
- దీని వైశాల్యం 250 చ.కి.మీ.లు
- ఇది కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాల సరిహద్దుల్లో ఉంది.
- ఆంధ్రప్రదేశ్‌లో అది పెద్ద మంచినీటి సరస్సు.
- కొల్లేరు సరస్సు సైబీరియా ప్రాంతం నుంచి వలస వచ్చే పక్షుల (పెలికాన్స్ - గూడబాతులు)కు ప్రసిద్ధి.
- కొల్లేరు సరస్సు పరిసర ప్రాంతాలను కొల్లేరు అభయారణ్యంగా, కొల్లేరు పక్షి సంరక్షణా కేంద్రంగా పిలుస్తారు.
- కొల్లేరు సరస్సులో కలిసే నదులు రామిలేరు, బుడమేరు, తమ్మిలేరు.
- కొల్లేరు సరస్సును, బంగాళాఖాతాన్ని కలిపే నది - ఉప్పుటేరు
- బుడమేరును ఆంధ్ర దుఃఖదాయినిగా పిలుస్తారు.
- కొల్లేరు సరస్సుపై అధ్యయనం చేయడానికి నియమించిన కమిటీ - అజీజ్ కమిటీ

### పులికాట్ సరస్సు



- నెల్లూరు (ap), తమిళనాడు మధ్యలో పులికాట్ సరస్సు ఉంది.
- ఈ సరస్సు వైశాల్యం 460 చ.కి.మీ.
- ఇది ఒక లాగూన్ సరస్సు.
- సముద్ర జలాలు భూభాగంలోకి చొచ్చుకు వచ్చి సరస్సుగా ఏర్పడటాన్ని లాగూన్ అంటారు.
- ఆంధ్రప్రదేశ్‌లో అతి పెద్ద సరస్సు.
- పులికాట్ ప్రధానంగా ఉప్పునీటి సరస్సు
- ఈ సరస్సులో అధిక భాగం ఆంధ్రప్రదేశ్‌లోనే ఉంది.
- ఈ సరస్సు సమీపంలోనే శ్రీహరికోట అంతరిక్ష పరిశోధనా కేంద్రం ఉంది. (రాకెట్ లాంచింగ్‌షన్)

**రామ్‌సార్ ఒప్పందం**

- 1971లో ఇరాన్‌లోని రామ్‌సార్ అనే ప్రాంతంలో చిత్తడి ప్రదేశాల సంరక్షణకు సంబంధించిన ఒక అంతర్జాతీయ ఒప్పందం జరిగింది. దీన్నే రామ్‌సార్ ఒప్పందం అంటారు. ఈ ఒప్పందం ప్రకారం ఆంధ్రప్రదేశ్ నుంచి చేర్చిన ఏకైక చిత్తడి ప్రదేశం కొల్లేరు సరస్సు.

**మరిన్ని ముఖ్యాంశాలు:**

- విశాఖ ఓడరేవును సముద్రపు అలల తాకిడి నుంచి కాపాడుతున్న కొండలు డాల్ఫిన్‌నోస్
- కృష్ణానదికి ఉత్తరంగా విస్తరించి ఉన్న తూర్పు కనుమలను తూర్పు శ్రేణులని, దక్షిణంగా విస్తరించి ఉన్న తూర్పు కనుమలను 'కడప శ్రేణుల'ని పిలుస్తారు.
- విశాఖ జిల్లాలోని తూర్పు కనుమల్లో ఎత్తయిన శిఖరం ఆర్మకొండ (ఆరోమా) మాచ్‌ఖండ్ పీఠభూమిలో ఉంది.
- అన్నవరం సత్యనారాయణస్వామి దేవాలయం రత్న గిరి కొ, ండల్లో ఉంది.